




# కరపత్రం

SINCE 2014

బుధవారం మే 06, 2026 | సంపుటి : 2 | సంచిక : 205 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి



**రాజన్నసిరిసిల్ల,మే5 :**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు.

మిగతాద్ది 2 లో




2లో..

## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్ కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ

**హైదరాబాద్,మే5 :**
అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు.

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

**అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు**



2 లో

**న్యూఢిల్లీ,మే5 :**
పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది. బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది.

**శాసనసభా పక్ష నేతగా**

## విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



2లో..

**చెన్నై,మే5 :**
తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు.

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ**

## ఎందుకు చేయరు

- » బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- » కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- » టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



2లో..

**హైదరాబాద్,మే5 :**
కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు.



2లో

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

- » కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు
- » వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హనుమకొండ,మే5 :**
బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు.



**ఇచ్చిన హామీలకు ..**

## పాలనకు పొంతన లేదు

- » కాంగ్రెస్ సర్కార్‌ను సాగనంపడమే ఉత్తమం
- » గజ్వేల్ బిజెపి సభలో ఈటెల రాజేందర్ వ్యాఖ్య



2లో..

**సిద్దిపేట,మే5 :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని ప్రజలు చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన:శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు.

**మక్కల కొనుగోళ్లలో**

## కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్

02



**జనగామ,మే5 :**
రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులు.. మానవ హక్కుల సంఘం కీలక ఆదేశాలు



2లో..

**హైదరాబాద్:**
ప్రైవేట్ పాఠశాలల ముందస్తు ఫీజు వసూలు విషయంలో రాష్ట్ర మానవహక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. పాఠశాలల్లో ముందస్తు ఫీజు వసూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. ఇటువంటి చర్యలు అనుచితం,

## హైదరాబాద్ ORR పై 33 శాతం యాక్సిడెంట్స్ కు కారణం నిద్రమత్తే !



మిగతాది 2లో

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

మొదటిపేజీ తరువాయి
2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

మొదటిపేజీ తరువాయి
మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

మొదటిపేజీ తరువాయి
ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ల్గ÷తుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

మొదటిపేజీ తరువాయి
అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి
ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

## మమత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం రాజీనామా చేయనంటే డిస్మిస్ చేస్తారు

**అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ ఘాటు వ్యాఖ్యలు**

పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఘాటుగా స్పందించారు. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా ఆమెను ప్రజలు భరిస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంకా భరించరని, రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేయడం ద్వారా ఆమె నైజం ఏమిటో మరోమారు తెలిసిందన్నారు. ఓటమి తరవాత హుందాగా ఒప్పుకుని రాజీనామా చేయాల్సింది పోయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఒప్పుకోదన్నారు. మూడుసార్లు అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మంగళవారంనాడు మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు. బెంగాల్‌లో తాను బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడానని, తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని ఎన్నికల కమిషనర్‌ను 'విలన్'గా పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడిందని, 100 స్థానాలను బీజేపీ లూటీ చేసిందని అన్నారు. ఇది తమ ఓటమి కాదని, అందువల్ల రాజీనామా చేయనని, రాజ్‌భవన్‌కు వెళ్లనని చెప్పారు. మతాబెనర్జీ రాజీనామాకు నిరాకరిస్తే రాష్ట్రపతి పాలన అమల్లోకి తెచ్చే అవకాశాలుండవచ్చని వినిపిస్తుండగా, ఆ అవసరం లేదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల గడువు ముగియడానికి ముందే గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తే చాలని పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్ ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7తో ముగియనుంది. అయితే రెండ్రోజుల తర్వాత మే 9న కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

## ఇచ్చిన హామీలకు .. పాలనకు పొంతన లేదు

మొదటిపేజీ తరువాయి
మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

మొదటిపేజీ తరువాయి
తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులు.. మానవ హక్కుల సంఘం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి
ఏకపక్షమైనవే కాకుండా వాణిజ్యపరంగా విద్యను మలచరాదనే న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు మానవహక్కుల సంఘం ఛైర్మన్ షమీమ్ అక్తర్ అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.. బోడుప్పల్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాల 2026--2027 విద్యా సంవత్సరానికి 50% ఫీజును ముందుగానే వసూలు చేయడం, అలాగే పుస్తకాలు మరియు యూనిఫాంల కోసం ముందస్తు చెల్లింపులు కోరడం వంటి అంశాలపై మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు నమోదైంది. దీనిని విచారించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం విద్య హక్కు ప్రాథమిక హక్కు కాగా, దానిని లాభాపేక్షతో నిర్వహించరాదని సంఘం పునరుద్ఘాటించింది.తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారం, అలాగే నిర్దిష్ట విక్రేతల వద్ద నుంచే పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి చేయడం వల్ల పారదర్శకత లోపిస్తున్న అంశాలను గమనించిన సంఘం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి తగిన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ నిబంధనల ప్రకారం విడతలవారీగా ఫీజులు వసూలు చేసే విధానాన్ని అమలు చేయాలని సిఫార్సు చేసింది.ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చట్టం, 1993 ప్రకారం నిర్ణీత గడువులోగా తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారిని సంఘం ఆదేశిస్తూ, ఈ వ్యవహారాన్ని ముగించింది.

## హైదరాబాద్ ORR పై 33 శాతం యాక్సిడెంట్స్ కు కారణం నిద్రమత్తే !

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్‌పై భద్రత కట్టుదిట్టం చేయాలని అధికారుల కీలక నిర్ణయం తీసుకున్నారు. 2026 మే 05వ తేదీన హైద్రాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమన్వయ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

ఓఆర్ఆర్‌పై రోజుకు సుమారు 2.8 లక్షల వాహనాల రాకపోకలు సాగిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. రోజుకు సగటున 5-6 ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలను సున్నాకి తగ్గించాలని ఋ సందర్భంగా సీపీ సజ్జనార్ అధికారులకు సూచించారు.

**ఓఆర్ఆర్ పై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణాలు గుర్తించారు అధికారులు.**

### యాక్సిడెంట్స్ కు ప్రధాన కారణాలు:

**నిద్రమత్తు -- 33% నిర్లక్ష్య డ్రైవింగ్ -- 25% అతివేగం -- 15% టైర్లు పేలడం -- 14%**

వాహనదారులకు మొబైల్ ద్వారా సేఫ్టీ అలర్ట్స్ పంపించే ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. ఓఆర్ఆర్‌పై అనవసరంగా వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమర్జెన్సీ సమయంలో రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అవసరమైతే ట్రాఫిక్ మార్షల్స్ సేవలు వినియోగించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఇకనుంచి వాహనాల ఫిట్‌నెస్, టైర్ల నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రతి నెలా రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడతాయనే మెసేజ్ వాహనదారుల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి
మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

## 9 రాష్ట్రాల్లో ఆపరేషన్ ఆక్టోపస్ సైబర్ క్రైమ్ పోలీసుల దాడులు

**56 మంది నిందితుల అరెస్ట్**

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆపరేషన్ ఆక్టోపస్ 2.0తో పేరుతో భారీ ఎత్తున దాడులు నిర్వహించారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్లు నిర్వహించి.. 56 మంది నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బ్యాంక్ సిబ్బందితోపాటు పట్టుబడ్డ నిందితులకు 101 కేసులతో సంబంధం ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. అలాగే అరెస్ట్ అయిన వారిలో 32 మంది బ్యాంక్ మేనేజర్లు, కేవైసీ అప్రూవర్లు, రిలేషన్‌షిప్ మేనేజర్లతోపాటు ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు. అదే విధంగా15 మంది మ్యూల్ అకౌంట్ హోల్డర్లతో పాటు, 9 మంది అకౌంట్ ఆపరేటర్లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరందరికీ 101 కేసులతో సంబంధం ఉందని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో బాధితులకు రూ. 69.99 లక్షలు రీఫండ్ చేశారు. ఈ 101 కేసుల్లో బాధితుల నుంచి రూ. 9.13 కోట్ల నగదును నిందితులు కొట్టేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇక అరెస్టయిన వారిలో 17 మంది ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌కు సంబంధించిన వారని పోలీసులు వివరించారు. ట్రేడింగ్ ఫ్రాడ్‌లో 30 మంది, డిజిటల్ అరెస్ట్ కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇలా అరెస్టయిన వారిలో తెలంగాణ నుండి అత్యధికంగా 17 మంది ఉన్నారని తెలిపారు. మహారాష్ట్ర నుంచి 14, ఢిల్లీ నుంచి 9, కర్ణాటక నుంచి నలుగురు, ఏపీ నుంచి ఇద్దరు అరెస్టయ్యారని పేర్కొన్నారు. నిందితుల నుంచి 34 మొబైల్ ఫోన్లు, 8 చెక్ బుక్కులతోపాటు 11 షెల్ కంపెనీ స్టాంపులు, ట్యాబ్ సీజ్ చేశామని వివరించారు. సైబర్ పెట్రోలింగ్ ద్వారా అక్రమ బెట్టింగ్, నకిలీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న 184 సోషల్ మీడియా ప్లా÷ళ్లు తొలగించినట్లు పోలీసులు చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం మే 06, 2026

# హైదరాబాదులో మోడీ జనాగ్రహ సభ

# మే 10 2026 మాతృ దినోత్సవం రోజు

గజెల్లి రాజేంద్రప్రసాద్, సోషల్ అనలిస్ట్

**మే 10, 2026న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు సంబంధించిన వివరాలు మరియు బీజేపీ రాజకీయ వ్యూహాలు**

ప్రధాని మోదీ కార్యక్రమ వివరాలు ప్రధాని మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టాక తెలంగాణకు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో దాదాపు -7,823 కోట్ల నుంచి -8,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టనున్నారు.

**▪ జనాగ్రహ సభ**

సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 4:00 గంటలకు జరిగే భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తారు. ఈ సభకు బిజెపి 'జనాగ్రహ సభ' అని పేరు పెట్టారు.

**▪ అభివృద్ధి ప్రాజెక్టులు**

- » వరంగల్‌లో పిఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ (-1,695 కోట్లు) ప్రారంభం
- » బీబీనగర్ ఎయిమ్స్ (AIIMS) నూతన సౌకర్యాల ప్రారంభోత్సవం (సుమారు -2,000 కోట్లు)
- » కాజీపేట - విజయవాడ మధ్య మూడవ రైల్వే లైన్ ప్రారంభం
- » మహబూబ్‌నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి ప్రాజెక్టులకు (-3,175 కోట్లు) శంకుస్థాపన
- » సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, మల్లాపూర్ పెట్రోలియం టెర్మినల్ వంటి ఇతర ప్రాజెక్టులు

**▪ బీజేపీ రాజకీయ వ్యూహం**

కేంద్ర బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లు మరియు డీ లిమిటేషన్ బిల్లులను ఓడించిన విపక్షాల వైఖరిని ప్రజలకు తెలపడానికి ఏర్పాటుచేసిన జనాగ్రహ సభ తో బిజెపి దక్షిణ భారత దేశంలో రాజకీయ దండయాత్ర ప్రారంభించబోతున్నట్టుగా భావించాలి.

**▪ పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే పార్టీల మహిళా వ్యతిరేక వైఖరిని బిజెపి ఒక శక్తివంతమైన ప్రచార అస్త్రంగా మలుచుకున్నది**




**▪ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే పార్టీలు నిన్న జరిగిన 2026 అసెంబ్లీ ఎన్నికలలో ఘోరంగా ఓడిపోయాయి**

**» కేరళలో కాంగ్రెస్ గెలుపు కమ్యూనిస్టులపై ఉన్న వ్యతిరేకతకు కారణం. నిజంగా ఇది కాంగ్రెస్ గెలుపు కాదు. ఈ గెలుపు ప్రతి క్రియాత్మక యాంటీ ఎస్టాబ్లిష్మెంట్ తీరు**

**▪ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిజెపి తీసుకొని వచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న విపక్షాలను దునుమాడే ఉద్దేశ్యంతో ఈ జనాగ్రహ సభ ఏర్పాటు జరిగింది**

ఈ పర్యటన కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పక్కా రాజకీయ వ్యూహంతో రూపొందించబడింది.

**» స్థానిక ఎన్నికల శంఖారావం**

ఈ ఏడాది చివరలో జరగబోయే GHMC .. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ఈ సభను ఒక లాంచ్‌ప్యాడ్‌గా మార్చుకోవాలని బీజేపీ భావిస్తోంది.

**▪ టార్గెట్ ఓటర్లు: ఈ సభ ద్వారా ప్రధానంగా మహిళలు మరియు యువతను ఆకట్టుకోవాలని పార్టీ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది.**

**▪ రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు**

ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల్లో కాంగ్రెస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని ప్రధాని టార్గెట్ చేసే అవకాశం ఉంది.

**▪ మిషన్ తెలంగాణ**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్‌లకు తామే ఏకైక ప్రత్యామ్నాయం అని చాటిచెప్పడం ద్వారా, 2029 అసెంబ్లీ ఎన్నికల నాటికి బలపడటం బీజేపీ వ్యూహం.

**▪ జన సమీకరణ**

పరేడ్ గ్రౌండ్స్ సభకు సుమారు 2 లక్షల మందిని తరలించడం ద్వారా పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం నింపాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది...

మే 10, 2026న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న "జనాగ్రహ సభ" ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను ప్రతిబింబించేలా మరియు రాబోయే ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా రూపొందించబడినట్లుగా భావించాలి.

ఈ సభ వెనుక ఉన్న కీలక రాజకీయ ఉద్దేశ్యాలు మరియు ఎన్నికల వ్యూహాలు ఇవే:

**▪ రాజకీయ ఉద్దేశ్యాలు**

**▪ కాంగ్రెస్ వైఫల్యాలపై దాడి**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, మోసాలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని నిరసనగా వ్యక్తపరచడం ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం.

**▪ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం**

బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు రెండూ విఫలమయ్యాయని, రాష్ట్రంలో బీజేపీ మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయమని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం.

**▪ అభివృద్ధి మంత్రం**

దాదాపు రూ. 8,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేయడం ద్వారా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందనే సందేశాన్ని ఇవ్వడం.

- **కీలక ఓటు బ్యాంకులపై దృష్టి: మహిళలు, యువత మరియు ఎస్సీ (SC) సామాజిక వర్గాలను పెద్ద ఎత్తున సమీకరించడం ద్వారా వారి మద్దతు కూడగట్టడంపై పార్టీ దృష్టి పెట్టింది**
- **మహిళా రిజర్వేషన్ అంశం: మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందని విమర్శిస్తూ మహిళా ఓటర్లను ఆకర్షించడం బీజేపీ వ్యూహంలో భాగం**
- **గ్రాస్ రూట్ లెవల్ మొబిలైజేషన్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35,000 పోలింగ్ బూత్‌ల నుండి కార్యకర్తలను, ముఖ్యంగా హైదరాబాద్ పరిసరాల్లోని 300 వార్డుల నుండి భారీగా జన సమీకరణ చేయడం ద్వారా పార్టీ బలాన్ని చాటడం**
- **అలుపెరుగని మోడీ పనితీరుతో యువత బిజెపి వైపు విశేషంగా ఆకర్షించబడుతున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలలో అధికారం సాధించి.. మిగతా రెండు రాష్ట్రాలలో రాజకీయ ఉనికిని పెంచుకొని, ఓట్ల శాతాన్ని పెంచుకొని బిజెపి దక్షిణ భారతీయ జనతా పార్టీగా మారాలని పని చేస్తున్నది**

కేవలం నినాదాలకు విమర్శలకు పరిమితము కాకుండా విశిష్టమైన పని విధానంతో క్షేత్రస్థాయిలో బిజెపి పని చేస్తున్నది. దక్షిణ భారతదేశంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అధికార రుచి తెలియదు. అధికారుల్లోని లోతులు తెలియవు.

**▪ కేవలము అంకితభావం, జాతీయ భావము తో నిరాపేక్షతో పని పనిచేస్తున్న దక్షిణ భారతీయ రాష్ట్రాల బిజెపి కార్యకర్తలను ఇకపై కార్యోన్ముఖులను చేయడానికి బిజెపి దక్షిణ భారత రాష్ట్రాలపై దృష్టి పెట్టిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు**

# రాజకీయ అధికారం రాచరికం కాదు

# రాజ్యాంగ పరిధిని అతిక్రమించే హక్కు ఎవరికీ లేదు

బోయిని సత్యనారాయణ, అడ్వకేట్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ TMC ఓడిపోలేదని, తామే నైతిక విజయం సాధించామని ఆమె పేర్కొన్నారు.




**▪ తాను ఓడిపోలేదని, అందుకే రాజ్‌భవన్ లేదా లోక్ భవన్ కు వెళ్లి రాజీనామా పత్రాన్ని సమర్పించే ప్రశ్నే లేదని ఆమె తెలిపారు**

**▪ ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పు కాదని, ఇది బీజేపీ మరియు ఎన్నికల కమిషన్ .. EC కలిసి చేసిన "కుట్ర" అని ఆమె ఆరోపించారు**

అధికారికంగా తాము ఓడిపోయినట్లు కనిపించినా, నైతికంగా తామే గెలిచామని ఆమె వాదిస్తున్నారు.

**» ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, దీనిపై 15 మంది సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశామని, న్యాయపరంగా పోరాడతామని ఆమె ప్రకటించారు**

**▪ ఇటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు రాజ్యాంగం చూపుతున్న పరిష్కారం ఏమిటి?**

2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకారం, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భవానీపూర్ నియోజకవర్గంలో ఓడిపోయారు మరియు ఆమె పార్టీ.. TMC కూడా మెజారిటీని కోల్పోయింది.




**▪ ఒకవేళ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయను అని ఆమె పట్టుబడితే, భారత రాజ్యాంగం మరియు భారతీయ చట్టాలు ఏమి చేస్తాయి?**

**▪ గవర్నర్ అధికారం**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 ప్రకారం ముఖ్యమంత్రి గవర్నర్ "అభీష్టం" (Pleasure) ఉన్నంత వరకే పదవిలో కొనసాగుతారు.

మెజారిటీ కోల్పోయిన ప్రభుత్వం రాజీనామా చేయకపోతే, గవర్నర్ ఆ మంత్రిమండలిని బర్తరఫ్, Dismiss చేయవచ్చు.

**▪ మెజారిటీ సాధించిన పార్టీకి ఆహ్వానం**

ఎన్నికల్లో మెజారిటీ సాధించిన పార్టీని..ప్రస్తుతం 207 సీట్లు గెలిచిన BJP ని ప్రభుత్వం ఏర్పాటు చేయమని గవర్నర్ ఆహ్వానించవచ్చు.

**▪ అసెంబ్లీ రద్దు**

ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7 2026 రోజున ముగియగానే, గవర్నర్ అసెంబ్లీని మరియు పాత ప్రభుత్వాన్ని అధికారికంగా రద్దు చేసే అవకాశం ఉంది.

**▪ ఫ్లోర్ టెస్ట్**

సభలో ఇంకా తనకు మద్దతు ఉందని ముఖ్యమంత్రి వాదిస్తే, శాసనసభలో బలపరీక్ష..Floor Test నిర్వహించాలని గవర్నర్ ఆదేశించవచ్చు.

**▪ మెజారిటీ నిరూపించుకోలేకపోతే మమతా బెనర్జీ పదవి వెంటనే రద్దవుతుంది**

**▪ చట్టపరమైన సవాలు**

ఎన్నికల ఫలితాల్లో అక్రమాలు జరిగాయని మమతా బెనర్జీ భావిస్తే, ఆమె "ఎలక్షన్ పిటిషన్" Election Petition ద్వారా కోర్టును ఆశ్రయించవచ్చు.

కానీ అది ఆమె పదవిలో కొనసాగడానికి చట్టబద్ధమైన హక్కును కల్పించదు.

**▪ ప్రస్తుత పరిస్థితిలో, మే 9న కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తున్నది**

**▪ రాజకీయ నాయకులు రాజ్యాంగానికి అతీతులా?**

గతంలో లిక్కర్ కుంభకోణంలో జైలుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయకుండా ఆరు నెలలు గడిపాడు. మమతా బెనర్జీ కూడా రాజీనామా చేయను అంటూ భీష్మించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక్కడ వీరిద్దరి మధ్యన ఒక ప్రధాన తేడా ఉంది. కేజ్రీవాల్ ఎన్నికల్లో ఓడిపోలేదు. అవినీతి ఆరోపణలతో అప్పుడు జైలులో ఉన్నాడు. ఇప్పుడు పశ్చిమబెంగాల్ లో మమతా బెనర్జీ పార్టీ ఓడిపోయింది. ఆమె కూడా స్వయంగా ఎమ్మెల్యేగా ఓడిపోయింది.

**▪ కేజ్రీవాల్ వాదనకు.. మమతా బెనర్జీ వాదనకు పోలిక లేదు**

రాజకీయ అధికారం ప్రజా పాలనకు ఒక మార్గం. ప్రజాస్వామ్య ఓటు హక్కు తో ఏర్పడ్డ ప్రభుత్వానికి నైతిక బాధ్యత చాలా అవసరము.

**▪ సాంకేతిక కారణాలతో, అనవసర బేషజాలతో రాజకీయ నాయకులు కొద్దిగా ఇబ్బందులు సృష్టించగలరేమో!.. కానీ రాజ్యాంగాన్ని అతిక్రమించలేరు**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం సర్వ సమస్యలకు పరిష్కారం చూపుతుంది. భారత చట్టాలు తప్పు చేస్తే ఎవరినైనా శిక్షిస్తాయి.

**▪ పాలనా వ్యవస్థను, నిర్వహణ వ్యవస్థను, చట్టవ్యవస్థను సమీక్షించే అధికారం భారత రాజ్యాంగం కోర్టులకు గవర్నర్లకు కల్పించింది**

శాసనకర్తలు తమ పరిధిలో బాధ్యతాయుతంగా నైతిక విలువలతో నడుచుకోవాలని రాజ్యాంగం చెప్పింది. అలా నడుచుకున్న వాళ్లే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పదిలంగా కాపాడుతారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

- ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నిక ప్రక్రియలో నలుగురు కో-ఆప్షన్ సభ్యులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో ఆప్షన్ సభ్యులుగా కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ బీజేపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కోరుట్ల బస్టాండ్ వద్ద పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలు పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా సాగుతుండటంతో ప్రజలు బీజేపీకి మద్దతు ఇస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లాడి రమేష్, సుంకరి నరేందర్, వనపర్తి పరశురాము, తోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి. జాడి బాల్రెడ్డి

కరపత్రం ప్రతినిధి కరీంనగర్



రేకుర్తి 20 డివిజన్ ఇందిరమ్మ కాలనీలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 12వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కాలనీలోని ఇంటింటికి వెళుతూ బొట్టు పెట్టుతూ తప్పకుండా కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం నాలుగు గంటలకు వైశ్య భవన్ నుండి ప్రారంభమయ్యే హిందూ ఏక్తా యాత్రకు తరలి రావాలని , ఏక్తాయాత్ర ప్రారంభం నుండి ముగింపు వరకు ఉండాలని తెలిపారు. ఏక్తా యాత్ర లో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని, దేవుళ్ళ విగ్రహాలతో ప్రదర్శన ఉంటుందని అన్నారు. కుల సంఘాలు ,మహిళలు ,జిల్లా యువకులు కలిసి హిందువులు ఐక్యత చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్, పొన్నాల రాము, పర్వతం మల్లేశం, అన్నాజీ వినీత్, మమత, స్వరూప, అశోక్, విష్ణు ప్రసాద్ రావు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్లైన్ లికేజ్ పట్టించుకోని అధికారులు

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 5



మెదక్ జిల్లా హవేలీ ఘణపూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ కావడం వల్ల నీళ్లు సరిగ్గా రావడం లేదు అంత మురికినీళ్లుగా వస్తున్నాయి. ఈ లీకేజీ గత 15 నుంచి 20 రోజుల నుండి పైపులు పలిగిపోయి లీకేజీ అయినా గాని మిషన్ భగీరథ ఏఈ కానీ డిఇ, కానీ 15 నుంచి 20 రోజుల నుండి ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ఇలాగా మిషన్ భగీరథ పైపులు మా గ్రామంలో మూడు స్థలాల దగ్గర పైపులు పలిగిపోయి లీకేజ్ కావడం జరుగుతుంది.కాబట్టి తక్షణమే మిషిన్ భగీరథ ఏఈ డిఇ,లు తక్షణమే స్పందించి వెంటనే లీకేజీ చేయకపోతే గ్రామంలో నీళ్ల కొరాత ఎక్కువగా ఉంటుందని అలాగే ఈ ఎండాకాలంలో నీళ్లు సరిగ్గా రాక శమనాపూర్ గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి లీకేజ్ అయిన దగ్గర లీకేజీ చేయమంటే మేము చేయము అని మిషన్ భగీరథ కు సంబంధించిన వారు చెప్పడం జరుగుతుంది.తక్షణమే అధికారులు వారిపై చర్య తీసుకుని స్పందించి ఎక్కడైతే పైప్లైన్ పగిలిపోయి లీకేజీ అవుతున్నదో అక్కడ వెంటనే రిపేర్ చేసి మంచినీళ్లు ట్యాంకులోకి అందించాలని లేని పక్షాన నీళ్లు రాకపోతే గ్రామస్తులతో ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది.

## బండారి గంగాధర్ పుట్టినరోజు సందర్భంగాపండ్ల పంపిణీ కార్యక్రమం

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 5

మెదక్ జిల్లా శివంపేట్ మండల పిల్లుట్ల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జిల్లా అధికార ప్రతినిధి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగామంగళవారంరోజు చత్రపతి శివాజీ మహారాజ్ రెండో వార్షికోత్సవం సందర్భంగా వారికి పూలమాలవేసి పూర్ణ నివాళి అర్పించడం జరిగింది.... నర్సాపూర్ నియోజకవర్గంలో పుట్టినరోజు సందర్భంగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు డాంగోరియా హాస్పిటల్ హోల్డెన్ హోమ్స్ బేతాని సంరక్షణ కేంద్రంలో శివంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో వృద్ధులకు బ్రెడ్లు.మజ్జిగ.పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదితనంతరం



చిన్న గొట్టిముక్కుల శ్రీశ్రీశ్రీ సాకార ఆంజనేయ స్వామి ఆలయంలో పురోహితులు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. మాజీ జెడ్పిటిసి చౌట్టి జగదీష్. రాధాకృష్ణ. శ్రీశైలం యాదవ్. కొండి దుర్గేష్. మానవ హక్కుల కమిటీ అధ్యక్షులు సుదర్శనం. బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. దడిగ నరేష్. గాయకుడు రమేష్. బాలకృష్ణ.పిల్లి అంజయ్య. పిల్లి సురేష్. రి మన్నె శ్రీనివాస్. సర్పంచి కిషన్ నాయక్. లక్ష్మణ్ నాయక్.పోర్టర్ అజీజ్. గాండ్ల దాసు. బోన్ సాయి కిరణ్. బోన్ విక్రమ్. రాష్ట్ర బాలల సంరక్షణ చైర్పర్సన్ సీత దయాకర్ రెడ్డి.ఫాదర్ శభాష్టిన్. సిస్టర్ కార్మల్. కోసి జడ్జ్. వెల్సెంట్ వీరబాబు. కాంగ్రెస్ నాయకులు ఎన్ యు ఎస్ ఐ అధ్యక్షులు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం

- అనుమానితులపై ప్రత్యేక నిఘా

కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 05:

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించబడినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.

ఆయన పర్యవేక్షణలో గోదావరిఖని 1, 2 టౌన్, రామగుండం సర్కిల్, మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు,మంథని సీఐ రాజు, రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు. తనిఖీల



సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించారు. నేర నియంత్రణలో భాగంగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని,హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను కూడా పరిశీలించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గుర్తించవచ్చని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడానికి వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకులకు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని,స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు.

అలాగే బ్యాంకులకు వచ్చే కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.బ్యాంకు నుండి నగదు ఉపసంహరించుకుని వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

## అసభ్య పదజాలంతో పాటను రాయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మే 05:

దళిత మహిళా కార్మికురాలుపై అసభ్య పదజాలంతో పాటను రాయించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు గుమ్మడి కుమారస్వామి మాట్లాడుతూ ఎర్రజెండా పార్టీ, యూనియన్ అని చెప్పుకునేవారు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. దళిత మహిళా కార్మికురాలిపై వ్యక్తి గత జీవితంపై పాట రాసినవారు




ఎవ్వరో.. ఆ పాటకు సపోర్ట్ గా నిలిచి సోషల్ మీడియాలో వైరల్ చేసినవారు ఎవ్వరో పోలీసులు గుర్తించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా పార్టీ, యూనియన్ కు బాధ్యులైన కూనమననేని సాంబశివరావు, వాసిరెడ్డి సీతారామయ్య లు అలాంటి వ్యక్తిని యూనియన్ నుండి తొలగించాలని కోరారు. దళిత మహిళా కార్మికురాలుపై అసభ్యంగా పాటను రాయించి, సోషల్ మీడియాలో వైరల్ చేసినవారు తమ తప్పును ఒప్పుకొని క్షమాపణ చెప్పాలని, లేదంటే దళితులు. అందరూ యూనియన్ కార్యాలయం ముందు డప్పు దండోరా వేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్లు కాంపెల్లి సతీష్, దావు రమేష్, పర్స విజయ్ కుమార్, డిస్ట్రిక్ లెవెల్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కొండ కుమార్, నాయకులు కంబాల రామరాజు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 5

మెదక్ జిల్లా నర్సాపూర్ కౌడిపల్లి మండలాల్లో పల్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర




అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు రైతులు కొనుగోలు కేంద్రాలలో అష్ట కష్టాలు పడ్డారని, ఇప్పుడు అన్నదాతకు ఏ చిన్న ఇబ్బంది రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ప్రజా ప్రభుత్వం రైతుల కోసమే నిరంతరం పాటు పడుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి రవీందర్, శ్రీశైలం యాదవ్, మన్నే శ్రీనివాస్, దాడిగా నరేష్,నాయకులు రైతులు తదితరులు పాల్గొనారు.

## చురుకుగా రబీ ధాన్యం సేకరణ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలి

- ధాన్యం తరలించేందుకు లారీలు పెంచాలి
- నల్లగొండలో ఆకస్మికి పర్యటన చేసిన స్టీఫెన్ రవీంద్ర

రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు. అన్‌లోడింగ్ తోపాటు, వెహికల్ రోటేషన్, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించడం,లారీలు, హమాలీలను పెంచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెదకాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ,ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు,టార్పాలిన్లు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చిందని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొనుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. పెదకాపర్తి కేంద్రం పెద్ద సెంటర్ అయినందున అన్ని పెద్ద సెంటర్లలో 10 నుండి 20 వరకు ఎక్స్ట్రా లారీలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సివిల్ సప్లై కమిషనర్ కు వివరించారు. హమాలీల కొరత లేకుండా మిల్లర్లకు ముందే సమాచారం ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో 30 వరకు హమాలీలు ఉన్నారని, అదేవిధంగా మిల్లుల్లో సైతం 30 నుండి 35 వరకు హమాలీలను ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషన్ మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల వివరాలను, టార్పాలిన్లను అడిగారు. అవసరమైతే ఎక్స్ట్రా టార్పాలిన్లు కొనుగోలు కేంద్రాలలో పెట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ వట్టిమర్తిలో ఉన్న సిద్దార్థ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ఎంత మంది హమాలీలు ఉన్నారని అడగగా 35 మంది ఉన్నారని తెలిపారు.